జై తెలంగాణ నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్, తదితరులు

రోడ్ షోకు తరలివచ్చిన ప్రజలు

కేటీఆర్ రోడ్‌షోకు నీరా'జనం'

హుజూరాబాద్/టౌన్, మే11: హుజూరాబాద్‌లో శనివారం నిర్వహించిన కేటీఆర్ రోడ్‌షోకు జనం పోటెత్తారు.. వివిధ మండలాల నుంచి పెద్దసంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు అభిమాన నేతకు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. యువకులు జై కేటీఆర్.. జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా కేటీఆర్ తనదైన శైలిలో పంచు డైలాగులతో ఆకట్టుకున్నారు. బీజేపీ, కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతి తప్పదని వివరించారు. కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధి ప్రదాత వినోద్‌కుమార్‌కు పట్టంగట్టాలని ఓటర్లను కోరారు.

మానకొండూర్: మండల కేంద్రంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, నాయకులు

గంగాధర : కొండన్నపల్లిలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

చిగురుమామిడి: ఇందుర్తిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ కొత్త వినీత, బీఆర్ఎస్ నాయకులు

చివరి రోజు.. ప్రచారం హోరు

మానకొండూర్ రూరల్/ సైదాపూర్/ శంకరపట్నం/ చిగురుమామిడి/ కరీంనగర్ రూరల్, మే 11: జిల్లా వ్యాప్తంగా శనివారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి, పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కాగా, మానకొండూర్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. అలాగే, మానకొండూర్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు మల్లయ్య చారి, సంపత్, బొల్లం శ్రీనివాస్, కముటం సంపత్, బొంగొని రేణుక, జనగాం శంకర్, అడప శ్రీనివాస్, దూలం తిరుపతి, గట్టు శ్రీధర్, కడారి రమేశ్, సుధాకర్, హకీం, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు. సైదాపూర్‌లో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య తదితరులు పాల్గొన్నారు. శంకరపట్నం మండలంలో సింగిల్‌విండో చైర్మన్ పొద్దుటూరి సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గడ్డం నాగరాజు, గంట మహిపాల్, జక్కని సంజయ్ కుమార్, బండి శంకర్, గూల్ల రమేశ్, కనకం నాగయ్య, నూనె కొమురెల్లి, శ్రీనివాస్, కోటి, సదయ్య, సంపత్, రమేశ్, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు. చిగురుమామిడి మండలంలో ఎంపీపీ కొత్త వినీత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య, రామోజు కృష్ణమాచారి, సంపత్ గౌడ్, పెనుకుల తిరుపతి, బిల్లా వెంకట్ రెడ్డి, ఆకవరం శివప్రసాద్, కత్తుల రమేశ్, కొమ్ము సమ్మయ్య, గీట్ల తిరుపతి రెడ్డి, ఎస్‌కే సిరాజ్, బుర్ర తిరుపతి, పిల్లి వేణు, కల్వల సంపత్ రెడ్డి, నాగెల్లి రాజిరెడ్డి పాల్గొన్నారు. కరీంనగర్ రూరల్ రూరల్ మండలం చెర్లభూత్కూర్‌లో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు కూర శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ తీశారు. మాజీ సర్పంచ్ దబ్బెట రమణారెడ్డి, ఎంపీటీసీ బుర్ర తిరుపతిగౌడ్, నాయకులు చిట్కూరి సతీశ్, హన్మంతరావు, అజయ్, చిట్కూరి స్వామి, పోచమల్లు, పరశురాములు గౌడ్, అనిల్, పెండ్యాల సంపత్‌రెడ్డి, రాజు, జగన్‌రెడ్డి పాల్గొన్నారు. గంగాధర మండలంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి, నాయకులు కర్ర శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పుల గంగాధర్, సుంకె అనిల్, రేగుల తిరుపతి, ఇరుగురాల రవి, నల్లగొండయ్య, రఘు తదితరులు ఉన్నారు.

శంకరపట్నం: ముత్తారంలో వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న గడ్డం నాగరాజు, తదితరులు

కరీంనగర్ రూరల్: చెర్లభూత్కూర్ గ్రామంలో బైక్ ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

గంగాధర : లక్ష్మీదేవిపల్లిలో ఉపాధిహామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

'ఓటేసేందుకు'.. బారులు

తిమ్మాపూర్, మే 11: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రేణికుంట టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. హైదరాబాద్, తదితర ప్రాంతాల్లో ఉంటున్న కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ఓటర్లు స్వస్థలాలకు తిరిగి వెళ్తున్న నేపథ్యంలో టోల్ ప్లాజా వద్ద పెద్ద ఎత్తున రద్దీ ఏర్పడింది. టోల్ ప్లాజా సిబ్బంది వాహనదారులకు ఇబ్బంది కాకుండా వాహనాలను వెంటవెంటనే పంపించారు.

కరీంనగర్‌లో క్రికెట్‌కు మంచి ఆదరణ

- స్టేడియం, అకాడమీ ఏర్పాటుకు కృషి చేస్తా
- హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు

కేడీసీఏ ప్రతినిధులతో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రావు

కొత్తపల్లి, మే 11: 'కరీంనగర్‌లో క్రికెట్‌కు మంచి ఆదరణ ఉంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) తరపున ఇక్కడ క్రికెట్ స్టేడియం, అకాడమీ ఏర్పాటు చేసేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తా' అని హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. హెచ్‌సీఏ, కరీంనగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (కేడీసీఏ) ఆధ్వర్యంలో కరీంనగర్‌లో జరుగుతున్న వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాలను శనివారం అపెక్స్ కమిటీ సందర్శించింది. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రావు మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా 29 శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తే 3 వేల మంది శిక్షణ పొందుతున్నారని తెలిపారు. కరీంనగర్‌లో క్రికెట్ శిక్షణ శిబిరం బాగా కొనసాగుతున్నదని, ఈ శిక్షణను నిరంతరం కొనసాగించాలని క్రికెట్ సంఘానికి సూచించారు. వచ్చే ఏడాది నాటికి కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి కనీసం ఐదుగురు క్రీడాకారులు ఐపీఎల్ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రికెట్ సంఘం జిల్లా అధ్యక్షుడు వీ ఆగంరావు మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు శిబిరాల్లో సుమారు 450 మంది శిక్షణ పొందుతున్నారని చెప్పారు. కరీంనగర్‌లో టర్ఫ్ క్రికెట్ మైదానాన్ని ఏర్పాటు చేయాలని హెచ్‌సీఏను కోరారు. ఈ సందర్భంగా జగన్ మోహన్‌రావు కాసేపు బ్యాటింగ్ చేసి అలరించారు. మొదటిసారి కరీంనగర్‌కు వచ్చిన ఆయనతోపాటు కార్యవర్గాన్ని కేడీసీఏ ప్రతినిధులు సత్కరించారు. కార్యక్రమంలో హైదరాబాద్ క్రికెట్ సంఘం ఉపాధ్యక్షుడు దల్జిత్‌సింగ్, కార్యదర్శి దేవరాజ్, కోశాధికారి శ్రీనివాస్‌రావు, క్రికెట్ సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ మురళీధర్ రావు, ఉపాధ్యక్షుడు మనోహర్‌రావు, కోచ్‌లు డీ శ్రీనివాస్, కిరణ్ కుమార్, సుదేష్, అజిత్, ప్రసాద్, శ్రావణ్, పూర్ణచందర్, శ్రీనాథ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED TEACHERS
jobs Apply Now!
★Primary & High School, All Subjects Teachers, Male & Female Wardens, and Aayas for **NEHA CONCEPT HIGH SCHOOL,** Narsaiahpalli, Mdl: Sulthanabad, Dist: Peddapalli Cell: 9618335684
NTK-311237

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

డాక్యుమెంటేషన్ రూపొందించాలి

కలెక్టరేట్, మే 11: పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియపై డాక్యుమెంటేషన్ రూపొందించాలని ఎన్నికల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యనిర్వహణాధికారి సర్ఫరాజ్ అహ్మద్ ఆదేశించారు. హైదరాబాద్‌లోని సీఈవో కార్యాలయం నుంచి ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సామగ్రి పంపిణీ, మోడల్ పోలింగ్ స్టేషన్ల నిర్వహణ, ట్రాన్స్‌జెండర్లు, వయోవృద్ధులు, దివ్యాంగులు ఓటు వేస్తున్న దృశ్యాలు, పోలింగ్ స్టేషన్లలో కల్పిస్తున్న సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి రామాచారి, మెప్మా పీడీ రవీందర్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్‌కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా చూడాలి

హుజూరాబాద్‌టౌన్, మే 11: పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఏసీపీ శ్రీనివాస్‌జీ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను శనివారం ఆయన ఎన్నికల సహాయ అధికారి రమేశ్‌బాబు, సీఐ బొల్లం రమేశ్‌తో కలిసి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

లోక్‌సభ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఓటు వేసేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి
- పోలింగ్ ముగిసే వరకు 144 సెక్షన్ అమలు
- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

మాట్లాడుతున్న డీఈవో పమేలా సత్పతి, పక్కన సీపీ అభిషేక్ మొహంతి

కలెక్టరేట్, మే 11: ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, 28 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్లు వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, మహిళలు, యువత కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం సూచించిన మేరకు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి వెంట తీసుకెళ్లాలని సూచించారు. సైలెన్స్ పీరియడ్‌లో స్థానికేతరులు నియోజకవర్గంలో ఉండవద్దన్నారు. ఓటర్లను అభ్యర్థులు ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు గుర్తించినా, ఫిర్యాదులు వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోలింగ్ ముగిసే వరకు పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే 10,200 మంది ఉద్యోగుల్లో 8,815 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని, ఈడీసీ ద్వారా 6,800 మంది విధులు నిర్వహించే పోలింగ్ కేంద్రాల్లోనే ఓటు హక్కు వినియోగించుకుంటారని తెలిపారు. మొత్తం 215 రూట్లలో 216 మంది సెక్టార్ అధికారులను నియమించామని, ఈవీఎంలు పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లే వాహనాలకు జీపీఎస్ అనుసంధానం చేసినట్లు వివరించారు. 288 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 5,500 బ్యాలెట్ యూనిట్లు, 3077 వీవీ ప్యాట్లు, 2,743 కంట్రోల్ యూనిట్లను 2,194 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 5 గంటలకే మాక్ పోలింగ్ నిర్వహించి, ఏడు గంటల నుంచి ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను ఎస్సారార్ కళాశాలలోని స్ట్రాంగ్ రూముల్లో భద్రపరుచనున్నట్లు వెల్లడించారు. సీపీ అభిషేక్ మొహంతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్‌వో పవన్‌కుమార్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్‌కుమార్, ఏపీఆర్‌వో వీరాంజనేయులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ కొండయ్య పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌ను గెలిపించాలి

- బీఆర్ఎస్ హయాంలోనే గొల్లకురుమలకు గుర్తింపు
- మాజీ ఎంపీ లింగయ్య యాదవ్

మాట్లాడుతున్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

కార్పొరేషన్, మే 11: కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. నగరంలో శనివారం ఆయన జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. గొల్ల, కురుమలందరూ బీఆర్ఎస్‌కే మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ గొల్లకురుమలకు ఐదు ఎమ్మెల్యే సీట్లతో పాటు మంత్రి, ఎమ్మెల్సీ, కార్పొరేషన్ పదవులను ఇచ్చిందన్నారు. బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో గొల్లకురుమలను అవమానించిందని పేర్కొన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తున్నదని దుయ్యబట్టారు. అభివృద్ధే లక్ష్యంగా పని చేసే వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ మాట్లాడుతూ, కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలు గుర్తించి, బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీల సమస్యలపై మాట్లాడే వ్యక్తి వినోద్‌కుమార్ అని పేర్కొన్నారు. సమావేశంలో గొల్ల, కురుమ సంఘం నాయకులు ఐలేందర్‌యాదవ్, బీరయ్య, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

యువత ఆలోచించాలి

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను గెలిపించాలి
- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్

మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్

కార్పొరేషన్, మే 11: యువత అభ్యున్నతి కోసం కృషి చేసే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ కోరారు. నగరంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంపీగా వినోద్‌కుమార్ కరీంనగర్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈసారి ఎంపీగా గెలిపిస్తే ట్రిపుల్ ఐటీ తీసుకువస్తానని హామీ ఇస్తున్నారని తెలిపారు. బండి సంజయ్ నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. వినోద్‌కుమార్ కేంద్రం సహకరించకున్నా ప్రభుత్వ వైద్య కళాశాల తీసుకువచ్చారన్నారు. ఈసారి వినోద్‌కుమార్‌ను గెలిపిస్తే యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం 150 రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని తీసుకువస్తారని పేర్కొన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నగర యూత్ నాయకులు కులదీప్ వర్మ, బొంకూరి మోహన్, నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రటరీ గంగాధర చందు, బోనకుర్తి సాయికృష్ణ, ఆరె రవిగౌడ్, వొడ్నాల రాజు, మాడిశెట్టి అజయ్, సాకేత్ హిందూ, సాయి రాయల్స్, ప్రణయ్ గౌడ్, శ్రవణ్, దినేశ్, మహేశ్, అశోక్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పీవో, ఏపీవోల ర్యాండమైజేషన్

కలెక్టరేట్, మే 11: నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం లోక్‌సభ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు మూడో విడుత ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకుడు అమిత్ కటారియా సమక్షంలో నియోజకవర్గాల వారీగా పీవోలు, ఏపీవోలు, ఓపీవోలను కేటాయించారు. కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని హుస్నాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ మినహా మిగతా నియోజకవర్గాల్లోని పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సిబ్బందిని కేటాయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి వెల్లడించారు. కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, పూజారి గౌతమి, సీపీవో కొమురయ్య, కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

మాట్లాడుతున్న సీపీ అభిషేక్ మొహంతి

రాంనగర్, మే 11: లోక్‌సభ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ అభిషేక్ మొహంతి తెలిపారు. కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం ఆయన పోలీస్, కేంద్ర బలగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల వారీగా సిబ్బందిని కేటాయించామన్నారు. సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలను కేటాయించినట్లు చెప్పారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎన్నికలు ముగిసే వరకు పోలింగ్ కేంద్రాన్ని విడిచి వెళ్లవద్దన్నారు. ఓటు వేసేందుకు వచ్చే వారితో సత్ప్రవర్తనతో మెదలాలన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద శాంతి భద్రతల సమస్యలు తలెత్తితే రూట్ ఆఫీసర్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు తెలపాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, కేంద్ర బలగాల అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ఎన్నికలు ముగిసే వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సీపీ అభిషేక్ మొహంతి ఆదేశించారు. కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన స్పెషల్ యాక్షన్ టీమ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోలింగ్ ప్రశాంతంగా ముగిసేలా చూడాలని ఆదేశించారు.

శాతవాహన కాలనీ కార్యవర్గం

విద్యానగర్, మే 11: కరీంనగర్‌లోని శాతవాహన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా చిలుకూరి రాములు, కొమిరెడ్డి తిరుపతిరెడ్డి, కోశాధికారిగా వెంకటసాయి రెడ్డి, ఉపాధ్యక్షులుగా పురం శెట్టి రామేశ్వర రావు, మాన్వాడ శంకర్, నన్వాల గిరిధర్ రావు, సహాయ కార్యదర్శులుగా సింగిరెడ్డి రాజిరెడ్డి, గంగాధర్, కార్యవర్గ సభ్యులుగా సంపత్, ప్రవీణ్, రమేశ్ రెడ్డి, విద్యాసాగర్, గడ్డం వెంకటేశ్, అజయ్ కుమార్, సలహాదారులుగా పోషమల్లు యాదవ్, మదన్‌మోహన్, కస్తూరి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ప్రకాశ్ రెడ్డి ఎన్నికయ్యారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

మానకొండూర్ రూరల్, మే 12: పాఠశాలల్లో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలని డీఆర్డీవో శ్రీధర్ అధికారులకు సూచించారు. మండలంలోని గంగిపల్లి, దేవంపల్లి గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో నర్సయ్య, ఎంపీవో రాజేశ్వర్‌రావు, ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ఏపీఎంలు, ప్రధానోపాధ్యాయులు తదితరులున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆలయ కమిటీ ప్రతినిధులు

కొత్తపల్లి, మే 11: బద్దిపల్లి గ్రామంలో అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆలయ కమిటీ ప్రతినిధులు శనివారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను కలిసి ఆహ్వాన శుభ ప్రతిక అందజేశారు. కార్యక్రమంలో మేయర్ వై సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, నాయకులు ఉప్పు శ్రీనివాస్, ఉప్పు రాజశేఖర్, రాచకొండ రవి, మిట్ట రాము, మిట్ట కమలాకర్, రాచమల్ల శ్రీధర్, రాచమల్ల రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల అధికారికి మాజీ మేయర్ ఫిర్యాదు

కార్పొరేషన్, మే 11: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రధాని మోడీ తన చొక్కా జేబుకు బీజేపీ ఎన్నికల గుర్తును పెట్టుకుని దైవ దర్శనం చేసుకున్నారని, ఇది ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమే అవుతుందని మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ శనివారం కరీంనగర్‌లో ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు హరిప్రసాద్, మహేశ్, భాస్కర్‌రావు ఉన్నారు.

అర్హులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలి

కొత్తపల్లి, మే 11: అర్హులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోల సంఘ భవనంలో శనివారం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్లకు, పోలింగ్ స్టాఫ్‌కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. టీఎన్జీవోస్ నాయకులు సంగెం లక్ష్మణరావు, రాజేశ్ భరద్వాజ్, సుధీర్‌కుమార్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ కృష్ణయ్యపై దాడిని ఖండిస్తున్నాం

శంకరపట్నం, మే 11: బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యపై దాడిని ఖండిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ జక్కని సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు అభిలాష్‌గౌడ్, నాయకులు భాస్కర్, హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీగా తరలిన బీఆర్ఎస్ నాయకులు

వీణవంక, మే 11: హుజూరాబాద్ పట్టణంలో నిర్వహించిన రోడ్ షోకు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ మాడ వనమాల-సాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ బాలకిషన్‌రావు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ముగిసిన ఎన్